**గణపవరం** : నులిపురుగులు నివారణతో రక్తహీనతను నివారించొచ్చని గణపవరం పిహెచ్‌సి వైద్యులు సంతోష్ నాయుడు సూచించారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా స్థానిక డిగ్రీ కాలేజీలో విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ పి.నిర్మల కుమారి, వైస్ ప్రిన్సిపల్ పి.మధురాజు, అధ్యాపకులు అక్కిరాజాడ, స్వరూపరాణి, అనురాధ ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు రమేష్‌కుమార్, చిన్న సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి కృషి చే

- సీనియర్ శాస్త్రవేత్త గ్లోబల్ ఫౌండేషన్ సభ్యులు విష్ణుభట్ల లక్ష్మన్న



కళాశాలను సందర్శించిన సీనియర్ శాస్త్రవేత్త విష్ణుభట్ల

గణపవరం, మార్చి (ప్రభ న్యూస్): గ్రామీణ ప్రాంతాలలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు నెలకొల్పడం అభినందనీయమని ఈ మహత్తర అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు అందిపుచ్చుకుని చదువులో ముందంజలో ఉండి ఉన్నత స్థితికి చేరాలని సీనియర్ శావేత్త గ్లోబల్ ఫౌండేషన్ సభ్యులు విష్ణుభట్ల లక్ష్మన్న అన్నారు. మండలంలోని నరిపల్లె గ్రామంలో జన్మించిన విష్ణుభట్ల లక్ష్మన్న ఉన్నత చదువులు చదివి ఖండాంతరాలకు వెళ్లి అమెరికాలో స్థిరపడ్డారు. ఈ సందర్భంగా తన స్వస్థలం లమైన నరిపల్లె వచ్చిన విష్ణుభట్ల లక్ష్మన్న తన స్నేహితుడు నడింపల్లి శ్రీరామ్ పిలుపు మేరకు గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించి విద్యార్థినీ విద్యార్థులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. కాలేజీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశా ప్రిన్సిపల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి, వైస్ ప్రిన్సిపల్ పి మధుర నా నాక్ కోఆర్డినేటర్ డాక్టర్ టి అక్కిరాజు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర

# ఆరోగ్యవంతమైన పిల్లలు నులి పురుగుల బారిన పడొద్దు



విశాలాంధ్ర - గణపవరం: ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులి పురుగులను నిషేధిద్దాం అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్య క్రమం చేపట్టిందని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని శ్రీ చింతలపాటి వర్రప్రసాద్ మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి మంగళవారం అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ పి సంతోష్ నాయుడు, డాక్టర్ కిరణ్మయిలు పాల్గొని మాట్లాడుతూ అల్బెండజోల్ మాత్ర తీసుకొనుట వలన పోషకాహార లోపము, రక్తహీనత వల్ల నీరసం ఉండదని,శారీరక, మానసిక ఎదుగుదల లోపాలు ఉండవని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి మధురాజు, డాక్టర్ టి అక్కిరాజు, డాక్టర్ కె స్వరూప రాణి, డాక్టర్ సిహెచ్ అనురాధ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు బి రమేష్ కుమార్, డివివి చిన సత్యనారాయణ, వైద్య సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

Date: 15/03/2023, Edition: 100(West Godavari), Page: 2
Source : https://epaper.visalaandhra.com/

ABN ఆంధ్రజ్యోతి



విష్ణుభట్లను సత్కరిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ నిర్మలకుమారి

# మాతృభూమికి సహకారం పూర్వజన్మ సుకృతం

గణపవరం, మార్చి 9: ఖండతరాల్లో స్థిరపడినప్పటికీ ఊరు, కన్నతల్లిని మరువకుండా మాతృభూమి అభివృద్ధికి తన వంతు సహకరించాలనుకోవడం పూర్వజన్మ సుకృతమని ప్రవాసాంధ్రుడు, శాస్త్రవేత్త, గ్లోబల్ ఫౌండరీస్ సభ్యుడు విష్ణుభట్ల లక్ష్మన్న అన్నారు. స్వగ్రామమైన నరిపల్లెను, చింతలపాటి మూర్తిరాజు ప్రభుత్వ డిగ్రీ కాలేజీని గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వగ్రామాన్ని , కళాశాలను సందర్శించటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కళాశాల అభివృద్ధికి సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. నడిపల్లి శ్రీరామ్, చింతలపాటి సూర్యరాజు, ప్రిన్సిపాల్ పాకలపాటి నిర్మలకుమారి, వైస్ ప్రిన్సిపాల్ మధురాజు, ఎన్ఆర్ఐ అల్లూ రామలింగరాజు, అధ్యాపకులు, పురప్రముఖులు పాల్గొన్నారు.

Date: 10/03/2023, Edition: West Godavari District, Page: 8
Source : https://epaper.andhrajyothy.com

# మహిళా హక్కులపై అవగాహన పెంపొందించుకోవాలి

## విశ్రాంతన్యాయమూర్తి అడబాల లక్ష్మి!




పల్లె క్రాంతి తాడేపల్లిగూడెం:మహిళల రక్షణకోసం ఏర్పాటు చేసిన చట్టాలను అవగాహన చేసుకుని వాటి అమలుకోసం కృషి చేయాలని విశ్రాంత జిల్లాజడ్జి శ్రీమతి అడబాల లక్ష్మి పిలుపు ఇచ్చారు .అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గణపవరం చింతల పాటి సీతారామచంద్ర వరప్రసాద మూర్తిరాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించిన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.కళాశాల మహిళా సాధికారిత విభాగం ఆధ్వర్యంలో జరిగిన సదస్సుకు ప్రిన్సిపాల్ పాకలపాటి నిర్మలా కుమారి అధ్యక్షత వహించారు.ముఖ్యఅతిథి అడబాల లక్ష్మి ప్రధానోపన్యాసం చేస్తూ మహిళల హక్కులకోసం జరిగిన ఎన్నో పోరాటాల పర్యవసానంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఆరం భం అయ్యిందని తెలిపారు. మహిళా దినోత్సవస్ఫూర్తిని అవగాహన చేసుకోవాలని కోరారు. ప్రపంచవ్యాప్తంగా మహిళలకు ఆర్థిక, రాజకీయ ,సామాజిక హక్కులు కావాలని ఎన్నో పోరాటాలు జరిగాయని గుర్తు చేశారు.సంప్రదాయాలకు ,కుల మతాలకు నెలవైన భారతదేశంలో మహిళా హక్కులు అంత తేలికగా రాలేదని ఎందరో సంఘసంస్కర్తలు రెండువందల సంవత్సరాలపాటు చేసిన నిరంతర పోరాటాలతో కొన్ని మార్పులు సాధించారని తెలిపారు. బాబా సాహెబ్ అంబేద్కర్ దళితుల హక్కులతో పాటు మహిళా హక్కుల పరిరక్షణ కోసం చేసినకృషితో మరిన్ని హక్కులు వచ్చాయన్నారు. రాజ్యాంగంలోని వివిధ ఆర్టికల్స్ లోనూ , ఐపిసి , సి.ఆర్పిసి , లలో మహిళల రక్షణకోసం పొందుపరిచిన అంశాలను శ్రీమతి లక్ష్మి సోదాహరణంగా వివరించారు.అయితే కేవలం చట్టాల వల్లనే అన్ని మార్పులూ రావని , సమాజపు ఆలోచనా ధోరణిలో మార్పు రావాలని అభిప్రాయపడ్డారు. అందుకోసం ఇలాంటి సదస్సులు అవసరమని అన్నారు.మరో ముఖ్యఅతిథి పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం క్వాలిటీ కంట్రోల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ శ్రీమతి కే.విజయ మాట్లాడుతూ మహిళలు కేవలం అక్షరాస్యులయినంత మాత్రాన సరిపోదని వారు విద్యావంతులు కావాలని, సమాజంలోని విభిన్న అంశాలను అవగాహన చేసుకోవాలని అన్నారు. ఆలోచనా పరిధిని విస్తరించుకోడమే నిజమైన సాధికారిత అవుతుందని శ్రీమతి విజయ స్పష్టం చేశారు. విద్యార్థినులు చదువు పూర్తిచేసి సొంతంగా తమ కాళ్ళమీద నిలబడటం ముఖ్యమని అన్నారు.ఆ తర్వాతనే కుటుంబబాధ్యతలు చేపట్టడం మంచిదన్నారు. విద్యార్థినులు స్వేచ్ఛగా ఉండటం అవసరమేనని అయితే వారు తమ వ్యక్తిత్వాన్ని కాపాడుకోవాలని , అన్నారు.గౌరవఅతిథిగా హాజరైన సీనియర్ పాత్రికే యుడు , ఐ.జే.యు. జాతీయ కార్యవర్గ సభ్యుడు డి.సోమసుందర్ మాట్లాడుతూ ప్రపంచం శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎంతపురోగతి సాధించినా మహిళల పట్ల వివక్ష పోవడంలేదని అన్నారు. డిజిటల్ సాంకేతికతలో సైతం వ్యత్యాసాలు, అసమానతలు , కొనసాగుతు న్నాయని అన్నారు.శాస్త్ర సాంకేతిక విద్యలో మహిళలు తగిన ప్రాతినిధ్యం ఇంకాపొందలేదని , ఇంజనీరింగ్ పట్టభద్రులలో మహిళలు 28 శాతమే ఉన్నారని , సాంకేతిక ఉద్యోగాల్లో మహిళల శాతం 32 మించలేదని , కృత్రిమమేధకు సంబంధించిన సిస్టమ్స్ లో సైతం మహిళా వ్యతిరేక ధోరణులు కనిపిస్తున్నాయని సోమసుందర్ వివరిం చారు.సాంకేతికతలో జెండర్ సమానత్వం కోసం పోరాడాలని ఐక్యరాజ్య సమితి పిలుపు ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. ప్రిన్సిపాల్ పాకల పాటి నిర్మలా కుమారి మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో పురుషుల తో సమానంగా ప్రగతి సాధిస్తున్నారని అన్నారు. విద్యార్థులలో వివిధ అంశాలపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు.కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి.మధురాజు , మహిళా సాధికారిత విభాగం కన్వీనర్ , డా.కే.స్వరూపరాణి , నాక్ ఇంటర్నల్ క్వాలిటీ విభాగం కన్వీనర్ డా.టి.అక్కిరాజు ,అధ్యాపకులు డా.సి.హెచ్.చైతన్య , డా.సి.హెచ్.అనురాధ తదితరులు మాట్లాడారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం నందర్భంగా కళాశాలలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అతిథుల చేతులమీదుగా బహుమతులను అందజేశారు. అతిథులను కళాశాల తరపున సత్కరించారు.

# గణపవరం కాలేజీ అభివృద్ధికి సహకరిస్తా

## ప్రవాసాంధ్రులు విష్ణుభట్ల లక్ష్మన్న

ప్రజాశక్తి - గణపవరం

గణపవరం డిగ్రీ కాలేజీ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని గణపవరం మండలం సరిపల్లి [illegible] అమెరికాలో స్థిరపడిన విష్ణుభట్ల లక్ష్మన్న అన్నారు. అమెరికా నుంచి సరిపల్లి వచ్చిన సందర్భంగా ఆయన గురువారం డిగ్రీ కాలేజీని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు కాలేజీ ప్రిన్సిపల్ పి.నిర్మలాకుమారి ఘనంగా


విష్ణుభట్ల లక్ష్మన్నను సత్కరిస్తున్న కళాశాల యాజమాన్యం

స్వాగత సత్కారాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మన్న మాట్లాడుతూ గణపవరం మండలంలో ఉన్న కాలేజీ అభివృద్ధికి సహకరిస్తానని చెప్పారు. ఆయనతో పాటు [illegible] నుంచి వచ్చిన [illegible], నారాయణపురం డిగ్రీ కాలేజీ విశ్రాంత వ్యాయామ అధ్యాపకులు [illegible], [illegible] కాలేజీ [illegible] టి.అక్కిరాజు, కె.స్వరూపరాణి, సిహెచ్.చైతన్య, అనురాధ, [illegible] కాలేజీ వైస్ ప్రిన్సిపల్ పి.మధురాజు, [illegible] పాల్గొన్నారు.

# ఏడు జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్‌గా రాజు

## దస్తావేజులు పోయినవి

**ఆంధ్రప్రభ**

## కళాశాల విద్యార్థులకు ఇంగ్లీషులో ప్రావీణ్యం అవసరం




గణపవరం ప్రభ న్యూస్: కళాశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులు ఇంగ్లీషు భాష నందు ప్రావీణ్యం సంపాదించడం ద్వారా వారికి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరేందుకు ఇంగ్లీష్ భాష ఉపయోగపడుతుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి అన్నారు. సోమవారం కళాశాల ఇంగ్లీష్ శాఖ తరపున అతిథి ఉపన్యాసం ఎస్ వి డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిడదవోలు సీనియర్ ఇంగ్లీష్ అధ్యాపకులు కె రత్న కుమార్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ ఫంక్షనింగ్ అనే అంశంపై వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల నాక్ కోఆర్డినేటర్ డాక్టర్ టి అక్కిరాజు, వైస్ ప్రిన్సిపల్ పి మధు రాజు, డాక్టర్ సిహెచ్ అనురాధ, డాక్టర్ కే స్వరూపారాణి, ఎన్ ఎస్ బి శ్రీనివాసరావు, డాక్టర్ సిహెచ్ చైతన్య పాల్గొన్నారు.

**విశాలాంధ్ర**

రావు, శ్రీను, కంటిపూడి రమేష్ పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇంగ్లీషుపై ఆసక్తి పెంచుకోవాలి

**విశాలాంధ్ర-గణపవరం:** ఇంగ్లీషుపై విద్యార్థిని విద్యార్థులు ఆసక్తి పెంచుకోవాలని గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద్ మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి సోమవారం అన్నారు. కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న అన్ని గ్రూపుల విద్యార్థులు పాల్గొన్నారని ఆమె తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి మధురాజు, డాక్టర్ సిహెచ్ అనురాధ, డాక్టర్ కె స్వరూపరాణి ఎస్ వి ఎస్ బి శ్రీనివాస్, సిహెచ్ చైతన్య, డివివి చిన సత్యనారాయణ, అధ్యాపక, అధ్యాపకేతర, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

Date: 14/03/2023, Edition: , Page: 1
Source : https://epaper.visalaandhra.com/



పశ్చిమ గోదావరి జిల్లా

**విద్యార్థులు ఆంగ్ల సబ్జెక్టు పై ఆసక్తి పెంచుకోవాలి: ప్రిన్సిపాల్ నిర్మల కుమారి**

bhujangarao 05:30 PM, 13 మార్చి

[illegible]

మరింత చదవడానికి లోకల్ యాప్ ని డౌన్ లోడ్ చేసుకోండి

# మహిళా హక్కులపై అవగాహన అవసరం

వాగాధి న్యూస్ గణపవరం ,మార్చి 7:-మహిళల రక్షణకోసం ఏర్పాటు చేసిన చట్టాలను అవగాహన చేసుకుని వాటి అమలుకోసం కృషి చేయాలని విశ్రాంత జిల్లాజడ్జి అడబాల లక్ష్మి పిలుపు ఇచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గణపవరం చింతలపాటి సీతారామచంద్ర వరప్రసాద మూర్తిరాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించిన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.కళాశాల మహిళా సాధికారిత విభాగం ఆధ్వర్యంలో జరిగిన సదస్సుకు ప్రిన్సిపాల్ పాకలపాటి నిర్మలాకుమారి అధ్యక్షత వహించారు.ముఖ్యఅతిధి అడబాల లక్ష్మి ప్రధానోపన్యాసం చేస్తూ మహిళల హక్కులకోసం జరిగిన ఎన్నో పోరాటాల పర్యవసానంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఆరంభం అయ్యిందని తెలిపారు. రాజ్యాంగంలోని వివిధ ఆర్టికల్స్ లోను , ఐపిసి , సి.ఆర్పిసి , లలో మహిళల రక్షణకోసం పొందుపరిచిన అంశాలను శ్రీమతి లక్ష్మి సోదాహరణంగా వివరించారు.మరో ముఖ్యఅతిధి పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం క్వాలిటీ కంట్రోల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ కే.విజయ మాట్లాడుతూ మహిళలు కేవలం అక్షరాస్యులయినంత మాత్రాన సరిపోదని వారు విజ్ఞానవంతులు కావాలని, సమాజంలోని విభిన్న అంశాలను అవగాహన చేసుకోవాలని అన్నారు. ఆలోచనా పరిధిని విస్తరించుకోడమే నిజమైన సాధికారిత అవుతుందని స్పష్టం చేశారు. గౌరవ అతిథిగా హాజరైన సీనియర్ పాత్రికేయుడు , ఐ.జే.యు. జాతీయ కార్యవర్గ సభ్యుడు డి.సోమ సుందర్ మాట్లాడుతూ ప్రపంచం శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎంతప్రగతి సాధించినా మహిళల పట్ల వివక్ష పోవడంలేదని అన్నారు. శాస్త్ర సాంకేతిక విద్యల్లో మహిళలు తగిన ప్రాతినిధ్యం ఇంకాపొందలేదని , ఇంజనీరింగ్ పట్టభద్రులలో మహిళలు 28 శాతమే ఉన్నారని , సాంకేతిక ఉద్యోగాల్లో మహిళల శాతం 32 మించలేదని , కృత్రిమమేధకు సంబంధించిన సిస్టమ్స్ లో సైతం మహిళా వ్యతిరేక ధోరణులు కనిపిస్తున్నాయని సోమసుందర్ వివరించారు.సాంకేతికతలో జెండర్ సమానత్వం కోసం పోరాడాలని ఐక్యరాజ్య సమితి పిలుపు ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. ప్రిన్సిపాల్ పాకలపాటి నిర్మలా కుమారి మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో పురుషులతో సమానంగా ప్రగతి సాధిస్తున్నారని అన్నారు. విద్యార్థుల్లో వివిధ అంశాలపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి.మధురాజు , మహిళా సాధికారిత విభాగం కన్వీనర్ , డా.కే.స్వరూపరాణి , నాక్ ఇంటర్నల్ క్వాలిటీ విభాగం కన్వీనర్ డా.టి.అక్కిరాజు ,అధ్యాపకులు డా.సి.హెచ్.చైతన్య , డా.సి.హెచ్.అనురాధ తదితరులు మాట్లాడారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కళాశాలలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అతిథుల చేతులమీదుగా బహుమతులను అందజేశారు. అతిథులను కళాశాల తరపున సత్కరించారు.



# మహిళా హక్కులపై అవగాహన పెంపొందించుకోవాలి

## - విశ్రాంత న్యాయమూర్తి అడబాల లక్ష్మి

**(ఎడిటర్ వాయిస్ బ్యూరో, గణపవరం):** మహిళల రక్షణకోసం ఏర్పాటు చేసిన చట్టాలను అవగాహన చేసుకుని వాటి అమలుకోసం కృషి చేయాలని విశ్రాంత జిల్లాజడ్జి అడబాల లక్ష్మి పిలుపు ఇచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గణపవరం చింతలపాటి సీతారామచంద్ర వరప్రసాద మూర్తిరాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించిన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

కళాశాల మహిళా సాధికారిత విభాగం ఆధ్వర్యంలో జరిగిన సదస్సుకు ప్రిన్సిపాల్ పాకలపాటి నిర్మలాకుమారి అధ్యక్షత వహించారు.

ముఖ్యఅతిథి అడబాల లక్ష్మి ప్రధానోపన్యాసం చేస్తూ మహిళల హక్కులకోసం జరిగిన ఎన్నో పోరాటాల పర్యవసానంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఆరంభం అయ్యిందని తెలిపారు. మహిళా దినోత్సవస్ఫూర్తిని అవగాహన చేసుకోవాలని ,కోరారు. ప్రపంచవ్యాప్తంగా మహిళలకు ఆర్థిక, రాజకీయ ,సామాజిక హక్కులు కావాలని ఎన్నో పోరాటాలు జరిగాయని గుర్తు చేశారు.

సంప్రదాయాలకు ,కుల మతాలకు నెలవైన భారతదేశంలో మహిళా హక్కులు అంత తేలికగా రాలేదని ఎందరో సంఘసంస్కర్తలు రెండువందల సంవత్సరాలపాటు చేసిన నిరంతర పోరాటాలతో కొన్ని మార్పులు సాధించారని తెలిపారు.

బాబా సాహెబ్ అంబేద్కర్ దళితుల హక్కులతో పాటు మహిళా హక్కుల పరిరక్షణ కోసం చేసినకృషితో మరిన్ని హక్కులు వచ్చాయన్నారు. రాజ్యాంగంలోని వివిధ ఆర్టికల్స్ లోనూ, ఐపిసి, సి.ఆర్పిసిలలో మహిళల రక్షణకోసం పొందుపరిచిన అంశాలను లక్ష్మి సోదాహరణంగా వివరించారు. అయితే కేవలం చట్టాల వల్లనే అన్ని మార్పులూ రావని , సమాజపు ఆలోచనా ధోరణిలో మార్పు రావాలని అభిప్రాయపడ్డారు. అందుకోసం ఇలాంటి సదస్సులు అవసరమని అన్నారు.

మరో ముఖ్యఅతిథి పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం క్వాలిటీ కంట్రోల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ కే.విజయ మాట్లాడుతూ మహిళలు కేవలం అక్షరాస్యులయినంత మాత్రాన సరిపోదని వారు విద్యావంతులు కావాలని, సమాజంలోని విభిన్న అంశాలను అవగాహన చేసుకోవాలని అన్నారు. ఆలోచనా పరిధిని విస్తరించుకోడమే నిజమైన సాధికారిత అవుతుందని విజయ స్పష్టం చేశారు.




విద్యార్థినులు చదువు పూర్తిచేసి సొంతంగా తమ కాళ్ళమీద నిలబడటం ముఖ్యమని అన్నారు.

ఆ తర్వాతనే కుటుంబబాధ్యతలు చేపట్టడం మంచిదన్నారు. విద్యార్థినులు స్వేచ్ఛగా ఉండటం అవసరమేనని అయితే వారు తమ వ్యక్తిత్వాన్ని కాపాడుకోవాలని అన్నారు.

గౌరవఅతిథిగా హాజరైన సీనియర్ పాత్రికేయుడు, ఐ.జే.యు. జాతీయ కార్యవర్గ సభ్యుడు డి.సోమసుందర్ మాట్లాడుతూ ప్రపంచం శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎంతపురోగతి సాధించినా మహిళల పట్ల వివక్ష పోవడంలేదని అన్నారు. డిజిటల్ సాంకేతికతలో సైతం వ్యత్యాసాలు, అసమానతలు, కొనసాగుతున్నాయని అన్నారు.

శాస్త్ర సాంకేతిక విద్యలో మహిళలు తగిన ప్రాతినిధ్యం ఇంకాపొందలేదని, ఇంజనీరింగ్ పట్టభద్రులలో మహిళలు 28 శాతమే ఉన్నారని, సాంకేతిక ఉద్యోగాల్లో మహిళల శాతం 32 మించలేదని, కృత్రిమమేధకు సంబంధించిన సిస్టమ్స్‌లో సైతం మహిళా వ్యతిరేక ధోరణులు కనిపిస్తున్నాయని సోమసుందర్ వివరించారు. సాంకేతికతలో జెండర్ సమానత్వం కోసం పోరాడాలని ఐక్యరాజ్య సమితి పిలుపు ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు.

ప్రిన్సిపాల్ పాకలపాటి నిర్మలా కుమారి మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో పురుషులతో సమానంగా ప్రగతి సాధిస్తున్నారని అన్నారు. విద్యార్థులలో వివిధ అంశాలపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు.

కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి.మధురాజు, మహిళా సాధికారిత విభాగం కన్వీనర్ , డా.కే.స్వరూపరాణి, నాక్ ఇంటర్నల్ క్వాలిటీ విభాగం కన్వీనర్ డా.టి.అక్కిరాజు ,అధ్యాపకులు డా.సి.హెచ్.చైతన్య , డా.సి.హెచ్.అనురాధ తదితరులు మాట్లాడారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కళాశాలలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అతిథుల చేతులమీదుగా బహుమతులను అందజేశారు. అతిథులను కళాశాల తరపున సత్కరించారు.

# మహిళా హక్కులపై అవగాహన పెంపొందించుకోవాలి

## విశ్రాంతన్యాయమూర్తి అడబాల లక్ష్మి!




గణపవరం: ఉదయం ధ్వని: మార్చి 07 : మహిళల రక్షణకోసం ఏర్పాటు చేసిన చట్టాలను అవగాహన చేసుకుని వాటి అమలుకోసం కృషి చేయాలని విశ్రాంత జిల్లాజడ్జి శ్రీమతి అడబాల లక్ష్మి పిలుపు ఇచ్చారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గణపవరం చింతలపాటి సీతారామచంద్ర వరప్రసాద మూర్తిరాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించిన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.కళాశాల మహిళా సాధికారిత విభాగం ఆధ్వర్యంలో జరిగిన సదస్సుకు ప్రిన్సిపాల్ పాకలపాటి నిర్మలాకుమారి అధ్యక్షత వహించారు.ముఖ్యఅతిధి అడబాల లక్ష్మి ప్రధానోపన్యాసం చేస్తూ మహిళల హక్కులకోసం జరిగిన ఎన్నో పోరాటాల పర్యవసానంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఆరంభం అయ్యిందని తెలిపారు. మహిళా దినోత్సవస్ఫూర్తిని అవగాహన చేసుకోవాలని ,కోరారు. ప్రపంచవ్యాప్తంగా మహిళలకు ఆర్థిక, రాజకీయ ,సామాజిక హక్కులు కావాలని ఎన్నో పోరాటాలు జరిగాయని గుర్తు చేశారు.సంప్రదాయాలకు ,కుల మతాలకు నెలవైన భారతదేశంలో మహిళా హక్కులు అంత తేలికగా రాలేదని ఎందరో సంఘసంస్కర్తలు రెండువందల సంవత్సరాలపాటు చేసిన నిరంతర పోరాటాలతో కొన్ని మార్పులు సాధించారని తెలిపారు.

బాబా సాహెబ్ అంబేద్కర్ దళితుల హక్కులతో పాటు మహిళా హక్కుల పరిరక్షణ కోసం చేసినకృషితో మరిన్ని హక్కులు వచ్చాయన్నారు. రాజ్యాంగంలోని వివిధ ఆర్టికల్స్ లోనూ , ఐపిసి , సి.ఆర్పిసి , లలో మహిళల రక్షణకోసం పొందుపరిచిన అంశాలను శ్రీమతి లక్ష్మి సోదాహరణంగా వివరించారు.అయితే కేవలం చట్టాల వల్లనే అన్ని మార్పులూ రావని , సమాజపు ఆలోచనా ధోరణిలో మార్పు రావాలని అభిప్రాయపడ్డారు. అందుకోసం ఇలాంటి సదస్సులు అవసరమని అన్నారు.మరో ముఖ్యఅతిధి పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం క్వాలిటీ కంట్రోల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ శ్రీమతి కే.విజయ మాట్లాడుతూ మహిళలు కేవలం అక్షరాస్యులయినంత మాత్రాన సరిపోదని వారు విద్యావంతులు కావాలని, సమాజంలోని విభిన్న అంశాలను అవగాహన చేసుకోవాలని అన్నారు. ఆలోచనా పరిధిని విస్తరించుకోడమే నిజమైన సాధికారిత అవుతుందని శ్రీమతి విజయ స్పష్టం చేశారు. విద్యార్థినులు చదువు పూర్తిచేసి సొంతంగా తమ కాళ్ళమీద నిలబడటం ముఖ్యమని అన్నారు.ఆ తర్వాతనే కుటుంబబాధ్యతలు చేపట్టడం మంచిదన్నారు. విద్యార్థినులు స్వేచ్ఛగా ఉండటం అవసరమేనని అయితే వారు తమ వ్యక్తిత్వాన్ని కాపాడుకోవాలని , అన్నారు.గౌరవఅతిథిగా హాజరైన ఏ.ఐ.టి.యు.సి. రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ మాట్లాడుతూ ప్రపంచం శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎంతపురోగతి సాధించినా మహిళల పట్ల వివక్ష పోవడంలేదని అన్నారు. డిజిటల్ సాంకేతికతలో సైతం వ్యత్యాసాలు, అసమానతలు , కొనసాగుతున్నాయని అన్నారు.

శాస్త్ర సాంకేతిక విద్యలో మహిళలు తగిన ప్రాతినిధ్యం ఇంకాపొందలేదని , ఇంజనీరింగ్ పట్టభద్రులలో మహిళలు 28 శాతమే ఉన్నారని , సాంకేతిక ఉద్యోగాల్లో మహిళల శాతం 32 మించలేదని , కృత్రిమమేధకు సంబంధించిన సిస్టమ్స్ లో సైతం మహిళా వ్యతిరేక ధోరణులు కనిపిస్తున్నాయని సోమసుందర్ వివరించారు.సాంకేతికతలో జెండర్ సమానత్వం కోసం పోరాడాలని ఐక్యరాజ్య సమితి పిలుపు ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. ప్రిన్సిపాల్ పాకలపాటి నిర్మలా కుమారి మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో పురుషులతో సమానంగా ప్రగతి సాధిస్తున్నారని అన్నారు. విద్యార్థులలో వివిధ అంశాలపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు.కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి.మధురాజు , మహిళా సాధికారిత విభాగం కన్వీనర్ , డా.కే.స్వరూపరాణి , నాక్ ఇంటర్నల్ క్వాలిటీ విభాగం కన్వీనర్ డా.టి.అక్కిరాజు ,అధ్యాపకులు డా.సి.హెచ్.చైతన్య , డా.సి.హెచ్.అనురాధ తదితరులు మాట్లాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కళాశాలలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అతిధుల చేతులమీదుగా బహుమతులను అందజేశారు. అతిథులను కళాశాల తరపున సత్కరించారు.

బుధవారం 8 మార్చి 2023 ఆంధ్ర సింహం

# మహిళా హక్కులపై అవగాహనపెంపొందించుకోవాలి

• విశ్రాంతన్యాయమూర్తి అడబాల లక్ష్మి !







గణపవరం ఆంధ్ర సింహం ప్రతినిధి :

మహిళల రక్షణకోసం ఏర్పాటు చేసిన చట్టాలను అవగాహన చేసుకుని వాటి అమలుకోసం కృషి చేయాలని విశ్రాంత జిల్లాజడ్జి శ్రీమతి అడబాల లక్ష్మి పిలుపు ఇచ్చారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గణపవరం చింతలపాటి సీతారామచంద్ర వరప్రసాద మూర్తిరాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించిన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కళాశాల మహిళా సాధికారిత విభాగం ఆధ్వర్యంలో జరిగిన సదస్సుకు ప్రిన్సిపాల్ పాకలపాటి నిర్మలాకుమారి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథి అడబాల లక్ష్మి ప్రధానోపన్యాసం చేస్తూ మహిళల హక్కులకోసం జరిగిన ఎన్నో పోరాటాల పర్యవసానంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఆరంభం అయ్యిందని తెలిపారు. మహిళా దినోత్సవస్ఫూర్తిని అవగాహన చేసుకోవాలని ,కోరారు. ప్రపంచవ్యాప్తంగా మహిళలకు ఆర్థిక, రాజకీయ ,సామాజిక హక్కులు కావాలని ఎన్నో పోరాటాలు జరిగాయని గుర్తు చేశారు. సంప్రదాయాలకు ,కుల మతాలకు నెలవైన భారతదేశంలో మహిళా హక్కులు అంత తేలికగా రాలేదని ఎందరో సంఘసంస్కర్తలు రెండువందల సంవత్సరాలపాటు చేసిన నిరంతర పోరాటాలతో కొన్ని మార్పులు సాధించారని తెలిపారు. బాబా సాహెబ్ అంబేద్కర్ దళితుల హక్కులతో పాటు మహిళా హక్కుల పరిరక్షణ కోసం చేసినకృషితో మరిన్ని హక్కులు వచ్చాయన్నారు. రాజ్యాంగంలోని వివిధ ఆర్టికల్స్ లోనూ , ఐపిసి , సి.ఆర్పిసి , లలో మహిళల రక్షణకోసం పొందుపరిచిన అంశాలను శ్రీమతి లక్ష్మి సోదాహరణంగా వివరించారు. అయితే కేవలం చట్టాల వల్లనే అన్ని మార్పులూ రావని , సమాజపు ఆలోచనా ధోరణిలో మార్పు రావాలని అభిప్రాయపడ్డారు. అందుకోసం ఇలాంటి సదస్సులు అవసరమని అన్నారు. మరో ముఖ్యఅతిథి పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం క్వాలిటీ కంట్రోల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ శ్రీమతి కె.విజయ మాట్లాడుతూ మహిళలు కేవలం అక్షరాస్యులయినంత మాత్రాన సరిపోదని వారు విద్యావంతులు కావాలని, సమాజంలోని వివిధ అంశాలను అవగాహన చేసుకోవాలని అన్నారు. ఆలోచనా పరిధిని విస్తరించుకోవడమే నిజమైన సాధికారిత అవుతుందని శ్రీమతి విజయ స్పష్టం చేశారు. విద్యార్థినులు చదువు పూర్తిచేసి సొంతంగా తమ కాళ్ళమీద నిలబడటం ముఖ్యమని అన్నారు. ఆ తర్వాతనే కుటుంబబాధ్యతలు చేపట్టడం మంచిద న్నారు. విద్యార్థినులు స్వేచ్ఛగా ఉండటం అవసరమేనని అయితే వారు తమ వ్యక్తిత్వాన్ని కాపాడుకోవాలని , అన్నారు. గౌరవఅతిథిగా హాజరైన ఏ.ఐ.డి.యు.సి. రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ మాట్లాడుతూ ప్రపంచం శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎంతప్రగతి సాధించినా మహిళల పట్ల వివక్ష పోవటంలేదని అన్నారు. డిజిటల్ సాంకేతికతలో సైతం వ్యత్యాసాలు, అసమానతలు, కొనసాగుతున్నాయని అన్నారు. శాస్త్ర సాంకేతిక విద్యలో మహిళలు తగిన ప్రాతినిధ్యం ఇంకాపొందలేదని , ఇంజనీరింగ్ పట్టభద్రులలో మహిళలు 28 శాతమే ఉన్నారని , సాంకేతిక ఉద్యోగాల్లో మహిళల శాతం 32 మించలేదని, కృత్రిమమేధకు సంబంధించిన సిస్టమ్స్ లో సైతం మహిళా వ్యతిరేక ధోరణులు కనిపిస్తున్నా యని సోమసుందర్ వివరించారు. సాంకేతికతలో జెండర్ సమానత్వం కోసం పోరాడాలని ఐక్యరాజ్య సమితి పిలుపు ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. ప్రిన్సిపాల్ పాకలపాటి నిర్మలా కుమారి మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో పురుషుల తో సమానంగా ప్రగతి సాధిస్తున్నారని అన్నారు. విద్యార్థులలో వివిధ అంశాలపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి.మధురాజు , మహిళా సాధికారిత విభాగం కన్వీనర్ , డా.కె.స్వరూపరాణి , నాక్ ఇంటర్నల్ క్వాలిటీ విభాగం కన్వీనర్ డా.టి.అక్కిరాజు ,అధ్యాపకులు డా.సి.హెచ్.చైతన్య , డా.సి.హెచ్.అనురాధ తదితరులు మాట్లాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కళాశాలలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అతిథుల చేతులమీదుగా బహుమతులను అందజేశారు. అతిథులను కళాశాల తరపున సత్కరించారు.

సాక్షి

# మహిళా హక్కులపై అవగాహన పెంచుకోవాలి

గణపవరం: మహిళల రక్షణకోసం ఏర్పాటుచేసిన చట్టాలను అవగాహన చేసుకుని వాటి అమలు కోసం కృషి చేయాలని విశ్రాంత జిల్లా జడ్జి శ్రీమతి అడబాల లక్ష్మి అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంగళవారం గణపవరం ప్రభుత్వ డిగ్రీ కాలేజిలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో ఆమె ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. సదస్సుకు ప్రిన్సిపల్ నిర్మలకుమారి అధ్యక్షత వహించారు. ఈసదస్సులో ఆమె మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా జరిగిన పోరాటాల ఫలితంగా మహిళలకు కొన్ని ప్రత్యేక చట్టాలు వచ్చాయన్నారు. మహిళల కోరిక మేరకు అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని ప్రారంభించారని, ఈరోజు మహిళలకు ఎంతో ప్రాముఖ్యత ఉన్నరోజని అన్నారు. ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దూసనపూడి సోమసుందర్ మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక విద్యలో మహిళలకు తగిన ప్రాతినిధ్యంలేదని, ఇంజనీరింగ్ పట్టభద్రుల్లో మహిళలు కేవలం 28శాతం మాత్రమే ఉన్నారన్నారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ క్వాలిటీ కంట్రోల్ రాష్ట్ర సమన్వయకర్త కె.విజయ, వైస్‌ప్రిన్సిపల్ మధురాజు, న్యాక్ కోఆర్డినేటర్ టి.అక్కిరాజు, కళాశాల మహిళాసాధికారత విభాగం కన్వీనర్ కె.స్వరూపరాణి తదితరులు మాట్లాడారు. ఈసందర్భంగా కళాశాలలో నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.




**విజేతలకు బహుమతులు అందజేస్తున్న విశ్రాంత న్యాయమూర్తి అడబాల లక్ష్మి**

విశాలాంధ్ర

# విద్యార్థినిలు చదువుతోపాటు వంట నేర్చుకోవాలి

**విశాలాంధ్ర – గణపవరం:** చదువుతోపాటు విద్యార్థినిలు వంట కూడా నేర్చుకోవాలని చింతలపాటి వరప్రసాద్ మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి అన్నారు. శనివారం కళాశాలలో వంటల పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం, ఐక్యరాజ్య సమితి (యు ఎన్ ఓ) 2023ను అంతర్జాతీయ తృణ ధాన్యాల సంవత్సరంగా ప్రకటించడం వలన వీటిని పురస్కరించుకుని కళాశాలలో మహిళా సాధికారత విభాగం తరపున కళాశాల విద్యార్థినులకు రకరకాల వంటలు పోటీలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి మధురాజు, డివివి చిన సత్యనారాయణ, శ్రీనివాసరావు, డాక్టర్ కేకే సత్యనారాయణ, విద్యార్థినిలు పాల్గొన్నారు.



Date: 05/03/2023, Edition: 100(West Godavari), Page: 2
Source : https://epaper.visalaandhra.com/

---

ఆంధ్రప్రభ

## పశ్చిమగోదావరి-ఏలూరు

# అన్ని రంగాల్లో పోటీ పడుతున్న మహిళలు

**గణపవరం, మార్చి 7 (ప్రభ న్యూస్):** నేటి మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో పోటీ పడుతున్నారని ఇది స్వాగతించాల్సిన విషయం అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు సందర్భంగా కళాశాల మహిళా సాధికారిత విభాగం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన అడబాల నాగలక్ష్మి రిటైర్డ్ న్యాయమూర్తి, కే విజయ్ కుమారి సూపరింటెంట్ ఇంజనీర్ రాష్ట్ర నాణ్యత సమన్వయకర్త పంచాయతీరాజ్ విభాగము విజయవాడ వారు మాట్లాడుతూ మహిళలకు రక్షణ ఇచ్చే ఇండియన్ పీనల్ కోడ్ లోని 498 సెక్షన్ లాంటి చట్టాల గురించి విద్యార్థులకు వివరించారు.

గౌరవ అతిథిగా విచ్చేసిన ఏపీటీ యూసీ వైస్ ప్రెసిడెంట్ దూసనపూడి సోమ సుందర్ మాట్లాడుతూ పురుషులతో పోల్చిన నేటి మహిళలు డిజిటల్ రంగంలో కూడా అసమానతలు ఎదుర్కొంటు న్నారన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ కే స్వరూప రాణి, వైస్ ప్రిన్సిపల్ పి మధురాజు, టి అక్కిరాజు, సిహెచ్ చైతన్య, సిహెచ్ అనురాధ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డివివి చిన సత్యనారాయణ పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

ఆంధ్రప్రభ

# తృణధాన్యాల వినియోగం పెరగాలి

- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నిర్మల కుమారి



గణపవరం,మార్చి4 (ప్రభన్యూస్): నేడు మారుతున్న సమాజ పరిస్థితుల దృష్ట్యా ప్రజలందరికీ సంపూర్ణ ఆయురారోగ్యాలు కలగాలంటే తృణధాన్యాల వినియోగం పెరగాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి అన్నారు. శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహిళా సాధి కారితో విభాగం ఆధ్వర్యంలో మార్చి 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం మరియు 2023 ను ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ తృణధాన్యాల సంవత్సరముగా ప్రకటించిన సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థినిలు రాగి సంగటి కోడి కూర, రాగి లడ్డు, రాగి కేకు తయారు చేశారు అనంతరం వంటల పోటీలో విజేతలకు బహుమతులు అందజేశారు. మాలిక్యుల్స్ అండ్ మాలిక్యులర్ ఇంటరాక్షన్స్ అనే అంశంపై నిట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కేకే సత్యనారాయణ అతిథి ఉపన్యాసం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ పి మధురాజు, డాక్టర్ కే స్వరూప రాణి, డాక్టర్ చైతన్య, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డివివి చిన సత్యనారాయణ పాల్గొన్నారు.



వార్త

# విద్యార్థినిలు చదువుతోపాటు వంట నేర్చుకోవాలి



గణపవరం మార్చి 4 ప్రభాతవార్త : చదువుతో పాటు విద్యార్థినిలు వంట నేర్చుకోవాలని డిగ్రీ కాలేజీ ప్రిన్స్‌పాల్ డా. నిర్మలకుమారి అన్నారు. శనివారం కాలేజీలో వంటల పోటినిర్వహించారు. ఆమె మాట్లడతూ మార్చి 8వ తేదిన అంతర్జాతీయ మాహిళదినోత్సవం ఐక్యరాజ్యసమితి(యుఎన్‌వి)2023ను అంతరాజతీయ తృణ ధాన్యాల సంవత్సరంగా ప్రకటించడం వలన వీటిని పురస్కరించుకోని కాలేజిలో మహిళా సాదరికత విభాగం తరుపున విద్యార్థినిలు రకరకాల వంటల చేసారు. ఈ వంటల పోటిలో గెలిచిన వారికి బహుమతులు ఇచ్చామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి మధురాజు,డివివి చినసత్యనారాయణ,శ్రీనివాసరావు. డా. కెకె సత్యనారాయణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

Date: 05/03/2023, Edition: West Godavari(Thadepalligudem main),
Page: 13
Source : https://epaper.vaartha.com/

# చిరుధాన్యాలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - గణపవరం

గణపవరం డిగ్రీ కాలేజీ విద్యార్థులకు తృణధాన్యాలపై శనివారం అవగాహన కల్పించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంతో పాటు ఐక్యరాజ్యసమితి 2023ను అంతర్జాతీయ తృణధాన్యాల సంవత్సరంగా ప్రకటించిన సందర్భంగా కాలేజీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ పి.నిర్మలాకుమారి మాట్లాడుతూ పోషక విలువలు అధిక శాతంగా ఉన్న చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల షుగర్, బీపి వంటి దీర్ఘకాలిక వ్యాధులు దూరమవుతాయన్నారు. రాగులు, సజ్జలు, రాగిసంకటి వంటివి ఆహారంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి మంచిదని విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు రాయలసీమ ప్రత్యేక వంట రాగిసంకటి, కోడి కూర, రాగి లడ్డు, రాగి కేకు తయారీపై పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహు మతులు అందించారు.



చిరుధాన్యాల వంటకాలను పరిశీలిస్తున్న నిర్మలాకుమారి

అనంతరం కాలేజీ కెమిస్ట్రీ శాఖ తర పున అతిథి ఉపన్యా కార్యక్రమం నిర్వహించారు. తాడేపల్లి గూడెం ఐఐటీ ప్రొఫెస కెకె.సత్యనారాయణ మాలిక్యూల్స్ అండ్ మాలిక్యులర్ ఇంట్రాక్ష అంశంపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాలేజీ వైస్ ప్రిన్సిప పి.మధురాజు, డాక్టర్ చైతన్య, డివిడి.చిన్నసత్యనారాయణ పాల్గొన్నారు.




**గణపవరం: కళాశాలలో లింగసమానత్వంపై వాల్ పెయింటింగ్స్**

ఈనెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని గణపవరం మూర్తిరాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో.. మహిళా సాధికారత విభాగం తరపున కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు "లింగ సమానత్వం" అనే అంశం మీద వాల్ పెయింటింగ్ పోటీలను నిర్వహించామని కళాశాల గోడపై వీటిని చిత్రీకరణ జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పాకలపాటి నిర్మలాకుమారి తెలిపారు. పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను అందజేసారు..

1m ago / 1 of 135 Stories



పశ్చిమ గోదావరి జిల్లా

**విద్యార్థిని విద్యార్థులకు "లింగ సమానత్వం" వాల్ పెయింట్ పోటీలు**

bhujangarao 04:54 PM, 06 మార్చి 283 వీక్షించారు

ఈనెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహిళా సాధికారత విభాగం తరపున విద్యార్థిని విద్యార్థులకు" లింక సమానత్వం" అనే అంశం మీద వాల్ పెయింటింగ్స్ పోటీలు సోమవారం నిర్వహించడం జరిగిందని శ్రీ చింతలపాటి వరప్రసాద్ మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ ఈ పెయింటింగులు కళాశాల విద్యార్థిని విద్యార్థు...

Lokal
మరింత చదవడానికి లోకల్ యాప్ ని డౌన్ లోడ్ చేసుకోండి

ఆంధ్రప్రభ

# డిగ్రీ కళాశాలలో వాల్ పెయింటింగ్స్ పోటీలు



**పెయింటింగ్ పోటీలు నిర్వహిస్తున్న దృశం**

గణపవరం, మార్చి6, (ప్రభ న్యూస్): ఈనెల 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కళాశాల మహిళా సాధికారిత విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు లింగ సమానత్వం అనే అంశంపై వాల్ పెయింటింగ్స్ పోటీలు నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి అన్నారు. విద్యార్థులు కళాశాల వరండా గోడల మీద వివిధ రకాల పెయింటింగ్స్ వేశారు. అనంతరం, ప్రథమ, ద్వితీయ తృతీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎకనామిక్స్ లెక్చరర్ డాక్టర్ కే స్వరూపారాణి, వైస్ ప్రిన్సిపల్ పి మధురాజు, కళాశాల నాక్ కోఆర్డినేటర్ డాక్టర్ టి అక్కిరాజు, బోటనీ అధ్యాపకురాలు డాక్టర్ సిహెచ్ చైతన్య, ఇంగ్లీష్ అధ్యాపకురాలు డాక్టర్ సిహెచ్ అనురాధ పాల్గొన్నారు.

విశాలాంధ్ర

## విద్యార్థినీ విద్యార్థులకు "లింగ సమానత్వం" వాల్ పెయింట్ పోటీలు



విశాలాంధ్ర – గణపవరం : ఈనెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహిళా సాధికారత విభాగం తరపున విద్యార్థిని విద్యార్థులకు" లింక సమానత్వం" అనే అంశం మీద వాల్ పెయింటింగ్స్ (కుడ్య చిత్రాలు) పోటీలు సోమవారం నిర్వహించినట్టు శ్రీ చింతలపాటి వరప్రసాద్ మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పెయింటింగులు కళాశాల విద్యార్థినీ విద్యార్థులు వివిధ రకాల చిత్రాలను కళాశాల వరండా ముందు భాగంలో గోడల మీద చిత్రీకరించారని ఆమె తెలిపారు. ఇందులో గెలుపొందిన విజేతలకు మొదటి, ద్వితీయ బహుమతులు అందజేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత విభాగం కన్వీనర్ డాక్టర్ కె స్వరూపరాణి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి. మధురాజు, డాక్టర్ సిహెచ్ చైతన్య, డాక్టర్ సిహెచ్ అనురాధ, డివివి చిన సత్యనారాయణ ,విద్యార్థులు, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

Date: 07/03/2023, Edition: 100(West Godavari), Page: 1
Source : https://epaper.visalaandhra.com/

వార్త

## విద్యార్థిని విద్యార్థులకు లింగ సమానత్తం వాల్ పెయింట్ పోటిలు



గణపవరం మార్చి 6 ప్రభాతవార్త : మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళదినోత్సం పురస్కరించుకోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో మహిళ సాధికారత విభాగం తరపున విద్యార్థినివిద్యార్థులకు లింగ సమానత్వం అనే అంశంపై వాల్ పెయింటింగ్స్(కుడ్యచిత్రాలు) పోటీలు నిర్వహించారు విజేతలకు బహుమతులు అందజేసారు.ప్రిన్సిపాల్ డా.నిర్మలకుమారి మాట్లడుతూ కాలేజి గోడలపై విద్యార్థులందరు చిత్రాలేఖనం చేసారని అన్నారు.కోన్ని చిత్రాలు అందరిని అకట్టుకోన్నాయని అన్నారు.విద్యార్థులలో వారి ప్రతిభ కనబడుతుందని అన్నారు.విద్యాతో పాటు ఇటువంటి కార్యక్రమంలు విద్యార్థులో చైతన్యం తెచ్చి చేడు వ్యసనాలకు దూరంగా ఉంటారని అన్నారు. ఈకార్యక్రమంలో గా.కె స్వరూపారాణి,పి ముధురాజు,చైతన్య,అనురాధా,డివివి చినసత్యనారాయణ, విద్యార్థులు విద్యార్థిని లు అద్యాపకేతర సిబ్బంది పాల్గోన్నారు

Date: 07/03/2023, Edition: West Godavari(Thadepalligudem main), Page: 13
Source : https://epaper.vaartha.com/

ఆంధ్రప్రభ

# గణపవరం డిగ్రీ కళాశాలకు ప్రిన్సిపాల్ పోస్ట్ మంజూరు



ప్రభుత్వ డిగ్రీ కళాశాల యాజమాన్యంతో నూతన ప్రిన్సిపాల్ బృందం

గణపవరం, ప్రభన్యూస్ : స్థానిక శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు శాశ్వత ప్రిన్సిపల్ పోస్ట్ మంజూరు అయింది. శాశ్వత ప్రిన్సిపాల్ గా డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి నియమితులయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కళాశాల ప్రణాళిక మరియు అభివృద్ధి మండలి కార్యదర్శి కాకర్ల విష్ణు శ్రీనివాసరావు, సభ్యులు చింతలపాటి వెంకట సత్యనారాయణ రాజు, నడింపల్లి శ్రీరామ్ కళాశాల విద్యా కమిషనర్ పోలా భాస్కర్ కు తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. కళాశాలను సమర్థవంతంగా నిర్వహించడానికి జాతీయ విద్యా ప్రణాళిక మరియు పరిపాలన సంస్థ న్యూఢిల్లీ లో వారం రోజులపాటు శిక్షణ పూర్తి చేసుకుని వచ్చిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల నాక్ కోఆర్డినేటర్ డాక్టర్ టి అక్కిరాజు, ఎకనామిక్స్ అధ్యాపకురాలు డాక్టర్ కే స్వరూపారాణి, కెమిస్ట్రీ అధ్యాపకులు ఎన్ వి ఎన్ బి శ్రీనివాసరావు, బోటనీ అధ్యాపకురాలు డాక్టర్ చైతన్య, వైస్ ప్రిన్సిపల్ పి మధురాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డివివి చిన సత్యనారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - గణపవరం

గణపవరం డిగ్రీ కళాశాల అభివృద్ధికి కృషి చేస్తానని కాలేజీ శాశ్వత ప్రిన్సిపల్‌గా నియమితులైన పి.నిర్మలాకుమారి అన్నారు. శుక్రవారం కాలేజీలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. శాశ్వత ప్రిన్సిపల్‌గా నియమించిన కళాశాల విద్యా కమిషనర్ పోలా భాస్కరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. వారం రోజుల పాటు ఢిల్లీలో జరిగిన శిక్షణ తమ కాలేజీ విద్యాభివృద్ధికి ఉపగపడుతుందని చెప్పారు. రానున్న రోజుల్లో కాలేజీ అభివృద్ధికి ఎప్పటిలాగే అభివృద్ధి మండలి కార్యదర్శి కాకర్ల శ్రీనివాస్, సభ్యులు చింతలపాటి వెంకటసత్యనారాయణరాజు, నడపల్లి శ్రీరామ్‌చ తమ సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో లెక్చరర్లు టి.అక్కిరాజు, కె.స్వరూపరాణి, శ్రీనివాసరావు, డాక్టర్ చైతన్య, డివివి.చినసత్యనారాయణ పాల్గొన్నారు.

ఈనాడు

epaper.eenadu.net

కళ్లజోళ్లు అవసరమని గుర్తించారు.

శాశ్వత ప్రధానాచార్య పోస్టు మంజూరు..

**గణపవరం,న్యూస్‌టుడే:** గణపవరం డిగ్రీ కళాశాలకు శాశ్వత ప్రధానాచార్య పోస్టు మంజూరు చేయడంపై ప్రధానాచార్యురాలు నిర్మల కుమారి కళాశాల విద్యా కమిషనర్ భాస్కర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కళాశాలలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు.

వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత..

**నిడమర్రు,న్యూస్‌టుడే:** వన్య ప్రాణులను రక్షించు

Date : 04/03/2023 EditionName : ANDHRA PRADESH( ELURU ) PageNo :

సాక్షి

# డిగ్రీ కాలేజీల్లో దశాబ్దాల సమస్యలకు పరిష్కారం

## ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన డిగ్రీ కాలేజీల లెక్చరర్ల సంఘాలు

సాక్షి, అమరావతి: ప్రభుత్వ డిగ్రీ కాలేజీలకు సంబంధించి దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న పలు సమస్యలను ప్రస్తుత ప్రభుత్వం పరిష్కరించిందని రాష్ట్రంలోని గవర్నమెంట్ డిగ్రీ కాలేజీల లెక్చరర్ల సంఘాల నాయకులు చెప్పారు. ఈ మేరకు ఆయా సంఘాల నాయకులు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ గెజిటెడ్ లెక్చరర్ల సంఘం, ప్రభుత్వ డిగ్రీ కాలేజీల టీచర్ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ఎం.శ్రీనివాసరెడ్డి, బి.సుధాకర్‌రావు, ఎం.శ్యాంబాబు, కె.రజనీకాంత్, కె.మోహన్‌రావు, కేవీఎస్ ప్రసాద్, స్వరూప్‌సింగ్ తదితరులు గురువారం విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, కాలేజీ విద్యాశాఖ కమిషనర్ పోలా భాస్కర్‌ను కలసి కృతజ్ఞతలు తెలిపారు. రెగ్యులర్ ప్రిన్సిపాళ్లు, రెగ్యులర్ లెక్చరర్ పోస్టులు లేని 10 కాలేజీలకు 10 ప్రిన్సిపాల్ పోస్టులు, 138 లెక్చరర్ పోస్టులు మంజూరు చేశారని నాయకులు హర్షం వ్యక్తంచేశారు. ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ అమలుకు, 2010 నుంచి పనిచేస్తున్న లెక్చరర్ల సర్వీస్ క్రమబద్ధీకరణ ప్రక్రియకు ఉత్తర్వులు జారీ చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. ఇంటర్మీడియెట్ ఫలితాలు వెలువడే నాటికి డిగ్రీ కాలేజీల్లో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించాలని, దీనివల్ల ప్రభుత్వ కాలేజీల్లో ప్రవేశాలు

Date: 03/03/2023, Edition: Andhra Pradesh (Andhra Pradesh Main ), Page: 5
Source : https://epaper.sakshi.com/

విశాలాంధ్ర



పశ్చిమ గోదావరి జిల్లా

**ఉద్యోగ మేళ "లో 6 మంది ఎంపిక**

bhujangarao 05:05 PM, 01 మార్చి 50 వీక్షించారు

అపోలో ఫార్మసీ, మూర్తి రాజా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జవహర్ నాలెడ్జ్ సెంటర్ గణపవరం వారి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉద్యోగ మేళాలో 6 మంది అభ్యర్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ. 11 వేలు వేతనం ఉంటుందన్నారు. ఈ క్యాంపస్ ఇంటర్వ్యూలో ఎంపికైన అభ్యర్థులకు కళాశాల జెకెసి కోఆర్డినేటర్ పి మధురాజు, కళాశాల నాక్ కోఆర్డినేటర్ డాక్టర్ టి అక్కిరాజు, ఐ వి ఎల్ ఆర్ కె ప్రసాద్ లను కళాశా...

మరింత చదవడానికి లోకల్ యాప్ ని డౌన్ లోడ్ చేసుకోండి

Lokal

గురువారం 02 మార్చి 2023

## ఉద్యోగ మేళాలో ఆరుగురు ఎంపిక



**విశాలాంధ్ర - గణపవరం:** అపోలో ఫార్మసీ, మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జవహర్ నాలెడ్జ్ సెంటర్ గణపవరం వారి ఆధ్వర్యంలో బుధ వారం నిర్వహించిన ఉద్యోగ మేళాలో ఆరుగురు అభ్యర్థులు ఎంపికైనట్లు శ్రీ చింతలపాటి వరప్రసాద్ మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు 11 వేల రూపాయలు వేతనం ఉంటుందని ఆమె అన్నారు. ఈ క్యాంపస్ ఇంటర్వ్యూలో ఎంపికైన అభ్యర్థులకు కళాశాల జెకెసి కోఆర్డినేటర్ పి. మధురాజు, కళాశాల నాక్ కోఆర్డినేటర్ డాక్టర్ టి అక్కిరాజు, ఐవిఎల్ఆర్‌కె ప్రసాద్‌లను కళాశాల ప్రిన్సిపాల్ నిర్మల కుమారి అభినందించారు. భవిష్యత్తులో జరిగే క్యాంపస్ ఇంటర్వ్యూలో కళాశాల నుండి ఎక్కువ మంది విద్యార్థులు ఎంపిక అవ్వాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డివివి చిన సత్యనారాయణ, అధ్యాపక, అధ్యాపక ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

Date: 02/03/2023, Edition: 100(West Godavari), Page: 2
Source : https://epaper.visalaandhra.com/

## ఉద్యోగ మేళాలో ఆరుగురు ఎంపిక

ప్రజాశక్తి - గణపవరం

గణపవరం డిగ్రీ కాలేజీలో బుధవారం నిర్వహించిన ఉద్యోగ మేళాలో ఆరుగురు అభ్యర్థులు ఎంపికైనట్లు కాలేజీ ప్రిన్సిపల్ పి.నిర్మలాకుమారి తెలిపారు. ఫార్మాసిస్టు రిటైల్ ట్రయినింగ్ అసోసియేట్‌కి ఎంపికైనట్లు చెప్పారు. వీరికి రూ.11 వేల వేతనం ఇస్తారని తెలిపారు.

వార్త

## "ఉద్యోగ మేళ "లో ఆరుగురు ఎంపిక

గణపవరం మార్చి 1(ప్రభాతవార్త : అపోలో ఫార్మసీ, మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జవహర్ నాలెడ్జ్ సెంటర్ గణపవరం వారి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉద్యోగ మేళాలో 6 మంది అభ్యర్థులు ఎంపికైనట్లు శ్రీ చింతలపాటి వరప్రసాద్ మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి అన్నారు. ఎంపికైన అభ్యర్థులకి నెలకు 11 వేల రూపాయలు వేతనం ఉంటుందని ఆమె అన్నారు. ఈ క్యాంపస్ ఇంటర్వ్యూలో ఎంపికైన అభ్యర్థులకు కళాశాల జెకెసి కోఆర్డినేటర్ పి మధురాజు, కళాశాల నాక్ కోఆర్డినేటర్ డాక్టర్ టి అక్కిరాజు, ఐ వి ఎల్ ఆర్ కే ప్రసాద్ లను కళాశాల ప్రిన్సిపాల్ నిర్మల కుమారి అభినందించారు. భవిష్యత్తులో జరిగే క్యాంపస్ ఇంటర్వ్యూలో కళాశాల నుండి ఎక్కువ మంది విద్యార్థులు ఎంపిక అవ్వాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డి వి వి చిన సత్యనారాయణ, అధ్యాపక, అధ్యాపకు ఇతర సిబ్బంది పాలొనారు.

Date: 02/03/2023, Edition: West Godavari(Thadepalligudem main), Page: 13
Source : https://epaper.vaartha.com/

సాక్షి

## క్యాంపస్ ఎంపికలో 11మందికి ఉద్యోగాలు



ఉద్యోగాలు పొందిన విద్యార్థులతో డిగ్రీ కాలేజ ప్రిన్సిపల్ నిర్మల

గణపవరం: గణపవరం చింతలపాటి మూర్తిరాజు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో బుధవారం నిర్వహించిన ఉద్యోగ మేళా క్యాంపస్ ఎంపికలో ఆరుగురు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ పి.నిర్మలకుమారి తెలిపారు. ఎంపికైన వారికి నియామక పత్రాలను అందజేశారు. అపోలో ఫార్మసీ. జవహర్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎంపికలకు సుమారు 50 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జెకేసీ కోఆర్డినేటర్ పి.మధురాజు. నాక్ కోఆర్డినేటర్ టి.అక్కిరాజు, జెకేసీ మెంటార్ ఐవీఎల్ఆర్ ప్రసాద్ పాల్గొన్నారు.

Date: 02/03/2023, Edition: Eluru(Denduluru), Page: 9
Source : https://epaper.sakshi.com/

విశాలాంధ్ర

## 1న ఉద్యోగ మేళా

**విశాలాంధ్ర - గణపవరం:** మార్చి1 తేదీన గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద్ మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'ఉద్యోగమేళా' నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అపోలో ఫార్మసీ, గణపవరం మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జవహర్ నాలెడ్జ్ సెంటర్ గణపవరం వారి ఆధ్వర్యంలో ఈ ఉద్యోగమేళా జరుగుతున్నట్లుఆమె తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు కళాశాలలో ఉదయం 9 గంటలకు హాజరు కావాలని తెలిపారు. 28 సంవత్సరాలు లోపు వయస్సు కలిగిన అభ్యర్థులు 2017 నుండి 2022 సంవత్సరం వరకు ఇంటర్మీడియట్, డిగ్రీ పాసైన వారు అర్హత కలిగిన అభ్యర్థులు హాజరుకావాలని ఆమె అన్నారు. ఎంపికైన అభ్యర్థులు ఈ సంస్థ ద్వారా రిటైల్ ట్రైనీ అసోసియేట్, ఫార్మసిస్ట్ పోస్టులకు పంపుతారని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9866215054 కు సంప్రదించాలని తెలిపారు.

Date: 28/02/2023, Edition: 100(West Godavari), Page: 1
Source : https://epaper.visalaandhra.com/

## 1న డిగ్రీ కాలేజీలో ఉద్యోగ మేళా

**ప్రజాశక్తి - గణపవరం**

గణపవరం డిగ్రీ కాలేజీలో వచ్చే నెల ఒకటో తేదీన ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు కాలేజీ ప్రిన్సిపల్ పి.నిర్మలకుమారి సోమవారం తెలిపారు. ఈ ఉద్యోగమేళాలో అపోలో ఫార్మసిస్ట్ క్యాంపెయిన్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సంస్థలో రిటైల్ ట్రెయినీ అసోసియేట్, ఫార్మసిస్ట్ పోస్టులకు 28 సంవత్సరాలలోపు వయసు ఉండాలన్నారు. 2017 నుంచి 2022లో ఇంటర్మీడియట్, డిగ్రీ ఉత్తీర్ణత అయిన అభ్యర్థులకు అవకాశం ఉంటుందన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు హాజరు కావాలని చెప్పారు. వివరాలకు 9866215054 సంప్రదించాలని తెలిపారు.

ఆంధ్రప్రభ

## రేపు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా

గణపవరం ప్రభ న్యూస్: మార్చి 1వ తేదీ బుధవారం స్థానిక శ్రీ చింతలపాటి వర ప్రసాదం మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల,అపోలో ఫార్మసీ సంయుక్త ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పాకలపాటి నిర్మలకుమారి అన్నారు. ఈ ఉద్యోగ మేళాలో అపోలో ఫార్మసీ క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తుందని ఇంటర్మీడియట్ అర్హత కలిగిన వారు అర్హులన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు మార్చి 1వ తేదీ ఉదయం 9 గంటల నుండి ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్యాంపస్ నందు సర్టిఫికెట్స్ తో హాజరుకావాలని మరిన్ని వివరాలకు 986621 5054 నెంబర్కు సంప్రదించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

ABN ఆంధ్రజ్యోతి

## రేపు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఉద్యోగ మేళా

గణపవరం, ఫిబ్రవరి 27: చింతలపాటి మూర్తిరాజు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో మార్చి 1వ తేదీన ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ నిర్మల కుమారి తెలిపారు. ఉద్యోగ మేళాలో అపోలో పార్మసిస్టు క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. అయితే పార్మసిస్టులకు 28 సంవత్సరాల లోపు వయస్సు కలిగి 2017 నుంచి 2022 సంవత్సరంలో ఇంటర్మీడియట్ లేక డిగ్రీ పాసైన అభ్యర్థులు అర్హులన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు మార్చి 1వ తేదీ కళాశాలలో ఉదయం 9గంటల నుంచి హాజరు కావాలని ఆమె తెలిపారు.

Date: 28/02/2023, Edition: West Godavari District, Page: 8
Source : https://epaper.andhrajyothy.com



పశ్చిమ గోదావరి జిల్లా

## రేపు ఉద్యోగ మేళా

నాయుడు 06:02 AM, 28 ఫిబ్ర 8743 వీక్షించారు

ఉంగుటూరు నియోజకవర్గంలో గణపవరంలోని చింతలపాటి వరప్రసాద మూర్తిరాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పి. నిర్మలకుమారి సోమవారం చెప్పారు. అపోలో ఫార్మసీ, డిగ్రీ కాలేజి జవహర్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఫార్మాసిస్ట్, రిటైల్ ట్రైనీ అసోసియేట్ పోస్టులకు ఇంటర్ లేదా డిగ్రీ పాసై 28 ఏళ్ల లోపు వయస్సు కలిగినవారు అర్హులన్నారు. 2017 నుంచి 2022 సంవత్సరాల మధ్యకాలంలో ఇం...

మరింత చదవడానికి లోకల్ యాప్ ని డౌన్ లోడ్ చేసుకోండి

ఆంధ్రప్రభ

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైన్స్ డే

గణపవరం, ప్రభ న్యూస్ : పాఠ్యాంశాలలో చదివే సబ్జెక్టును కళాశాల విద్యార్థులు ప్రాజెక్టు రూపంలో తయారు చేయడం ద్వారా వారికి సబ్జెక్టు సులభతరంగా అర్థమై దానిలో ప్రావీణ్యత లభిస్తుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి అన్నారు. మంగళవారం నేషనల్ సైన్స్ డే కళాశాల సైన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కళాశాల ఆవరణలో సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ ఎగ్జిబిషన్ను జూనియర్ కళాశాల విద్యార్థులు జడ్పీ హైస్కూల్ విద్యార్థులు చూసి సబ్జెక్టును అవగాహన చేసుకుని ఆనందం వ్యక్తం చేశారు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల నాక్ కోఆర్డినేటర్ డాక్టర్ టి అక్కిరాజు, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ABN ఆంధ్రజ్యోతి

## భావితరాలకు స్ఫూర్తి సీవీ రామన్

గణపవరం,ఫిబ్రవరి 28: భౌతిక శాస్త్రంలో భారతఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన శాస్త్రవేత్త సర్ సీవీ రామన్ భావితరాలకు స్ఫూర్తిదాయకమని వక్తలు అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని మంగళవారం సరిపల్లెలోని ఇండియన్ డిజిటల్ స్కూల్, చింతలపాటి మూర్తిరాజు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్టులను తల్లిదండ్రులు, పలువురు ప్రముఖులు తిలకించారు. ఇండియన్ డిజిటల్ స్కూల్ డైరెక్టర్ జీవీ ప్రసాద్, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ పాకలపాటి నిర్మలకుమారి, వైస్ ప్రిన్సిపల్ మధురాజు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థుల ప్రాజెక్టులు

Date: 01/03/2023, Edition: West Godavari District, Page: 7
Source : https://epaper.andhrajyothy.com